బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చిత్తశుద్ధి లేదు

- బిజెపికి భయపడి బిఆర్ఎస్ పొత్తు పెట్టుకోలేదు : రాఘవులు
- ఖమ్మం, పాలేరు సిపిఎం అభ్యర్థుల నామినేషన్

నామినేషన్‌కు ర్యాలీగా వెలుతున్న సిపిఎం నాయకులు, ఇన్‌సెట్‌లో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న తమ్మినేని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చిత్తశుద్ధిలేదని, బిజెపికి వ్యతిరేకంగా నిలబడే సత్తా లేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులు అన్నారు. ఖమ్మం, పాలేరు సిపిఎం అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా స్థానిక పెవిలియన్‌గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్, బిజెపిని ఓడించమనే సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథ కాంగ్రెస్‌కు ఓట్లేయమనడం సహేతుకం కాదన్నారు. అన్నల సమావేశాల్లో జరుగుతుందా ప్రజాస్వామ్యానికి కూనీ చేసే పద్ధతి కొనసాగుతుందన్నారు. శాసనసభలో కమ్యూనిస్టు ఎమ్మెల్యే ఒక్కరున్నా ప్రజా వేదికగా మారుతుందన్నారు. పరస్పరం నిందించుకునే బూర్జువా పార్టీలకు ముక్కు కళ్లెంలా సిపిఎం పనిచేస్తోందన్నారు. రాజకీయాలలో మ్యూజికల్ చైర్స్ ఆడుకునే వాళ్లను గెలిపించుకోవాలా? నిరంతరం ప్రజలు, ప్రజా ఉద్యమాల కోసం పనిచేసే వాళ్లను గెలిపించుకోవాలా? ప్రజలు ఆలోచించాలన్నారు.

బిజెపిని ఓడించడమే లక్ష్యం..

దేశంలో బిజెపిని ఓడించాలనే లక్ష్యంతో ఒకరికొకరు పడని పార్టీలను సిపిఎం ఐక్యం చేస్తుందన్నారు. తెలంగాణలోనూ బిజెపి అధికారంలోకి వచ్చేందుకు కొంత ప్రయత్నం చేసిందన్నారు. అలాంటి స్థితిలో మునుగోడులో బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామన్నారు. బిఆర్ఎస్ గొప్ప పార్టీ అనో...ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యం తెస్తుందనో.. ప్రజలకు మేలు చేస్తుందనో? కాదన్నారు. రాష్ట్రంలో గత తొమ్మిదేళ్లుగా బిఆర్ఎస్ వ్యతిరేకంగా పోరాటం చేసింది సిపిఎం మాత్రమేనని గుర్తు చేశారు. పోడు పోరాటం, ఇళ్ల స్థలాల గురించి పోరాటాలు చేస్తుంది సిపిఎం కాదా?, కేసులు పెడుతుంది బిఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు.

బిఆర్ఎస్‌కు బిజెపిని ఓడించాలనే చిత్తశుద్ధి లేదు..

బిఆర్ఎస్‌కు బిజెపిని ఓడించాలనే చిత్తశుద్ధి లేదన్నారు. బిజెపిని ఓడించడానికి బిఆర్ఎస్ ఏమైనా పని కొస్తుందేమో..! అనుకున్నామన్నారు. ఇండియా కూటమిలో భాగస్వాములు కాబట్టి సిపిఐతో ఎలా కలుస్తామని బిఆర్ఎస్ ప్రశ్నించిందని తెలిపారు. కవిత లిక్కర్ స్కాంలో ఇరుక్కుని ఉండని, బిజెపికి భయపడి కమ్యూనిస్టులతో పొత్తుకు బిఆర్ఎస్ ముందుకు రాలేదని వివరించారు. రేపు ఎన్నికలయ్యాక కాంగ్రెస్ ఉప్పు ఉంటే దాని చంకన, లేదంటే బిజెపి చంకన కెసిఆర్ ఎక్కుతారని అన్నారు. గతంలో కాంగ్రెస్ మంత్రివర్గంలోనూ బిఆర్ఎస్ లేదా? ఎవరిని చేసినా అఖిల భారతస్థాయిలో బిజెపి వ్యతిరేక పోరాటానికి కలిసి వస్తారని తప్ప... ఏదో ఒరగబడుస్తారని కాదన్నారు.

కాంగ్రెస్‌కు ఊడిగం చేయాలా?

సిపిఎం జాతీయ నాయకులు బి వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ అనేక ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చిందన్నారు. కేరళలో సిపిఎంను ఓడించాలని... తెలంగాణలో కమ్యూనిస్టుల ఉనికి లేకుండా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నా.. ఆ పార్టీ కన్నా బిజెపి ప్రమాదకారి కాబట్టి కాంగ్రెస్‌తో ఇండియా కూటమిలో ఉన్నామన్నారు. అంబానీ, అదానీలు తప్ప ఈ దేశంలో ఎవరూ లేనట్లు బిజెపి వ్యవహరిస్తోందన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక్క స్థానమైనా లేకుండా ఎక్కడికి పోవాలన్నారు. వారికి ఊడిగం చేయడానికి పోవాలా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ తరువాత ఇప్పుడు పోటీ చేస్తున్నవాళ్ళు గతంలో ఎక్కడ ఉన్నారు.

రేపు ఏ పార్టీలో ఉంటారో వాళ్లకైనా తెలుసా? అని ప్రశ్నించారు. వీళ్లు రాజకీయ దళారీలు తప్ప నాయకులు కాదన్నారు. కాంగ్రెస్ హ్యాండ్ ఇచ్చే పార్టీ, హ్యాండిచ్చే పార్టీ అని ఎద్దేవ చేశారు. బిజెపిని ఓడించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు ఉందా? అని ప్రశ్నించారు. పదవులు, అధికారం తప్ప బిజెపిని ఓడించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదన్నారు. బిజెపిని ఎదుర్కొనే శక్తి ఒక్క సిపిఎంకు మాత్రమే ఉందన్నారు. ధనవంతులు- కార్మికులు, వ్యవసాయదారులు- కార్పొరేట్లు, ఉత్తరాధులు - దోపిడీదారులకు మధ్య పోటీ ఇదని అన్నారు.

సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటాం: తమ్మినేని

ఈ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు పొత్తుల విషయంలో అనుసరించిన మోసపూరిత వైఖరిని ఆయన వెల్లడించారు. నీతిజాతి లేని కాంగ్రెస్‌తో పొత్తా? అని ప్రశ్నించారు. తొలి కాంగ్రెస్‌ను సమర్థించాల్సిన అవసరం లేదన్నారు. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు గడ్డిపోచతోనైనా జట్టు కడతామన్నారు. మునుగోడు ఎన్నికల్లో బిజెపి గెలిచి ఉంటే రాష్ట్ర రాజకీయాలే మారేవన్నారు. ఎర్రజెండా సిద్ధాంతం ప్రమాదకర బిజెపిని అక్కడ ఓడించిందన్నారు. అనంతరం భారీ ప్రదర్శనగా వెళ్లి ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో తమ్మినేని నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ఖమ్మం అభ్యర్థిగా యర్రా శ్రీకాంత్ నామినేషన్ వేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఖమ్మం, వైరా, సత్తుపల్లి అభ్యర్థులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, వై విక్రమ్, బుగ్గవీటి సరళ తదితరులు పాల్గన్నారు.

నిరసన చేస్తున్న బాబానగర్ వాసులు

మా గ్రామ సమస్యలు పరిష్కరించలేదు

- ఓట్లను బహిష్కరిస్తున్నామని బాబానగర్ వాసుల ప్రకటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం రంజోల్‌లో గల బాబానగర్‌లో నెలకొన్న సమస్యలను ఎవ్వరూ పరిష్కరించడం లేదు. దీంతో ఈ శాసనసభ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్టు గ్రామస్తులు తీర్మానం చేశారు. గురువారం బాబానగర్‌వాసులంతా రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. బయట నుంచి తమ గ్రామంలోకి ఏ పార్టీ నాయకులూ ప్రచారానికి రావొద్దని, తాము ఎట్టి పరిస్థితుల్లో ఓట్లు వేయబోమని భీష్మించుకున్నారు. ఈ స్థానికులు నర్సింలు, రాజు, రవికుమార్, పద్మమ్మ, నరసమ్మ, చంద్రకళ, రవి తదితరులు మాట్లాడుతూ అధికారులు, పాలకుల లెక్కల్లో తమ బస్తీ లేకుండా పోయిందన్నారు. దీంతో ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని తెలిపారు. తమ గ్రామం ఏర్పడి దాదాపు 35 ఏండ్లకు పైగా గడుస్తోంది, ఇంత వరకు తమ ఓట్లు వేయించుకోవడమే గానీ, సమస్యలను ఒక్కటీ పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జహీరాబాద్ పట్టణానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న బాబానగర్‌ను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్లు, మురికి కాల్వలను మరమ్మతు చేయాలన్నారు. రేషన్, వంటగ్యాస్, ఆసుపత్రి, పాఠశాలలకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని జహీరాబాద్‌కు వెళ్లాల్సి వస్తోందన్నారు. వీటన్నింటినీ పరిష్కరించే వరకు ఓట్లు వేయబోమని నిర్ణయించుకున్నట్టు చెప్పారు.

తడిబట్టతో గొంతులు కోసే రకం కెసిఆర్

- జి కిషన్‌రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తడిబట్టలతో ప్రజల గొంతు కోసే రకం కేసీఆర్ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. 70 నుంచి 80 మంది దాకా తమ అభ్యర్థులు ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేశారని, మిగతావారు శుక్రవారం వేస్తారని తెలిపారు. గురువారం సాయంత్రం హోటల్ కత్రియాలో పలువురు అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బిసి సిఎం ప్రకటనకు మంచి స్పందన వస్తున్నదనీ, యువత మద్దతు తమకుందని చెప్పారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాఫియా మారి ప్రజలను వణికిస్తున్నారని ఆరోపించారు. డబ్బులతోనే ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమల్లో కెసిఆర్ ఉన్నారనీ, ఆయనకు ప్రజలపై నమ్మకం లేదని చెప్పారు. తెలంగాణ ఆర్థిక మూలాలను దెబ్బతీసే పనిలో ఆయన ఉన్నారని విమర్శించారు.

భారీ ర్యాలీతో నామినేషన్‌కి వెలుతున్న సిపిఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి

అంబులెన్స్‌లో వచ్చిన కొత్త ప్రభాకర్‌రెడ్డి

- వీల్‌చైర్‌లో కూర్చుని నామినేషన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కత్తి దాడికి గురై కొద్దిరోజులుగా హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మెదక్ ఎంపి, బిఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం నామినేషన్ వేయడానికి సిద్దిపేట జిల్లా దుబ్బాకకు అంబులెన్స్‌లో వచ్చారు. అక్కడ వీల్‌చైర్‌లో కూర్చుని ఐఒసిలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్‌తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ర్యాలీలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి అంబులెన్స్‌లోనే కూర్చొని కార్యకర్తలకు, ప్రజలకు అభివాదం చేశారు. మంత్రి హరీశ్‌రావు ర్యాలీని ముందుకు నడిపిస్తూ ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపండి

- జనగామలో సిపిఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి నామినేషన్
- భారీ ర్యాలీ..

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జనగామ నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి నామినేషన్ వేశారు. పార్టీ కార్యాలయం నుంచి నెహ్రూ పార్కు, ఆర్‌టిసి చౌరస్తా మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి కళావతి, జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపితో కలిసి మోకు కనకారెడ్డి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపాలని ఓటర్లను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పనిచేసే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టుల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందన్నారు.

రాబోయే కాలంలో కాబోయే కథానాయకులు బాలలు..

బాలోత్సవ ఆడియో ఆవిష్కరణలో సుద్దాల అశోక్‌తేజ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాబోయే కాలంలో కాబోయే కథానాయకులు బాలలేనని, దౌష్ట్యాలు, దౌర్జన్యాలు, మానసిక రుగ్మతలనుంచి సమాజాన్ని బైటపడేయాల్సింది వారేనని సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'బాలోత్సవం పిల్లల జాతర2023' ఆడియోను అవిష్కరించారు. తెలంగాణ బాలోత్సవ కమిటీ కార్యదర్శి ఎన్ సోమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అశోక్‌తేజ మాట్లాడుతూ చికిత్సకన్నా..నివారణ మంచిదంటారనీ గుర్తు చేస్తూ.. అనేక రుగ్మతలతో కాలుష్యకారకంగా మారిన సమాజంలో బాల, బాలికలకు మంచి, చెడు అర్థం చేయించటం అత్యంత అవశ్యకమని చెప్పారు. రాబోయే సమాజం ఎలా ఉండాల్నో ఊహించి బాలోత్సవం ద్వారా పురోగమన విత్తనాలను నిర్వాహకులు నాటుతున్నారని తెలిపారు. సోదరత్వంతో పాటు సౌభ్రాతృత్వాన్ని పెంపొందించటం అత్యంత అవశ్యకమని చెప్పారు. మూఢనమ్మకాలపై పిడుగులమవుతామంటూ.. సమాజంలో తిష్టవేసిన అసమానతలు, కుల, మత, ప్రాంత వైషమ్యాలను అర్థం చేయించే విధంగా సాగే బాలోత్సవం పాట విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడమే కాక, బాధ్యతను పెంచుతుందన్నారు. సృజనాత్మకతను పెంచడం, నైపుణ్యతను వెలికితీయడం ఈ కార్యక్రమం ప్రధానుద్దేశమన్నారు. దేశభక్తి, సంఘ చైతన్యం, శాస్త్రీయ ఆలోచనలను పెంచటమేకాక, మూఢనమ్మకాలకు బాలలను దూరంగా ఉంచే కృషిలో భాగమే ఈ నెల 16, నుంచి 18 వరకు సుందరయ్య కళానిలయంలో నిర్వహించనున్న బాలోత్సవ కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ నిర్వాహణ కమిటీ సభ్యులు జి బుచ్చిరెడ్డి, ఎస్‌వికె కార్యదర్శి ఎస్ వినయ్‌కుమార్, సుజావతి, ప్రిన్స్‌పల్ మమత, వైవి రావు, రామరాజు, టి రమేష్, పిఎస్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా మెడికల్ కాలేజీకి ఐఎస్ఓ -21001 గుర్తింపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉస్మానియా మెడికల్ కాలేజీకి ఐఎస్ఓ - 21001 గుర్తింపు లభించింది. ఈ నేపథ్యంలో సంస్థ ప్రతినిధి శివయ్య ఐఎస్ఓ - 21001 గుర్తింపు పత్రాన్ని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళా రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ వైద్య కళాశాలకు దక్కని గుర్తింపు మొదటిసారిగా ఉస్మానియా మెడికల్ కాలేజీకి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాలేజీలో నాణ్యమైన విద్యా ప్రమాణాలు, భద్రత అందిస్తున్నట్టు ఆమె చెప్పారు.

IN THE COURT OF THE HONORABLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM
O.S.No. 85/2016

Chapati Venkata Subba Reddy.
... Plaintiff

Vs

1) Jonnalagadda Ravi Kumar, Died his L.Rs., as Defendants No.3to 5
2) Jonnalagadda Swetha
3) Jonnalagadda Sunil Kumar
4) Jonnalagadda Jayalakshmi
...Defendants

SUMMON

పై నెంబరు దావాలోని 2 నుండి 4వ ప్రతివాదులు అయిన మీకు దావా సమను తీసుకొనుటకు రాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వు చేసివున్నారు. అట్టి ఉత్తర్వు మేరకు మీరు గాని మీ వకీలు ద్వారా గాని రాజశ్రీ కోర్టు యెదుట హాజరు అగుట కు 15-11-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసివున్నారు. మీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలసినది, లేనియెడల రాజశ్రీ కోర్టు వారు మిమ్మల్ని పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 15-11-2023
స్థలము : కమలాపురం

వాది తరపున న్యాయవాది
B.NARAYANA REDDY,
Advocate, Kamalapuram

IN THE COURT OF THE HONORABLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM
O.S.No. 44/2017

Chapati Venkata Subba Reddy.
... Plaintiff

Vs

1) Lebaka Lakshmi Devi
2) Jonnalagadda Ravi Kumar, Died his L.Rs., as Defendants No.3to 5
3) Jonnalagadda Swetha
4) Jonnalagadda Sunil Kumar
5) Jonnalagadda Jayalakshmi
...Defendants

SUMMON

పై నెంబరు దావాలోని 3 నుండి 5వ ప్రతివాదులు అయిన మీకు దావా సమను తీసుకొనుటకు రాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వు చేసివున్నారు. అట్టి ఉత్తర్వు మేరకు మీరు గాని మీ వకీలు ద్వారా గాని రాజశ్రీ కోర్టు యెదుట హాజరు అగుట కు 15-11-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసివున్నారు. మీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలసినది, లేనియెడల రాజశ్రీ కోర్టు వారు మిమ్మల్ని పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 15-11-2023
స్థలము : కమలాపురం

వాది తరపున న్యాయవాది
B.NARAYANA REDDY,
Advocate, Kamalapuram

చట్టసభల్లో కమ్యూనిస్టులుంటేనే ప్రజలకు మేలు

- ప్రశ్నించే గొంతుక సిపిఎంను గెలిపించండి
- నోటుకు ఓటు కాదు.. కొట్లాడేటోళ్లకు ఓటేద్దాం
- కేంద్రంలో నియంతృత్వ పాలన
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, చుక్క రాములు
- పటాన్‌చెరులో జె మల్లికార్జున్ నామినేషన్
- భారీ ర్యాలీ, బహిరంగ సభ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజా సమస్యల్ని చర్చించి నిర్ణయాలు చేసే చట్టసభల్లో కమ్యూనిస్టులుంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రస్తుత శాసనసభలో కమ్యూనిస్టులు లేనిలోటు కనిపిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి జె మల్లికార్జున్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ తీశారు. అనంతరం బహిరంగ సభలో వీరయ్య మాట్లాడారు. ప్రజా సమస్యలపై చర్చించి మేలు చేకూర్చే నిర్ణయాలు చేయాల్సిన శాసనసభ తిట్ల పురాణాలు, పొగడ్తలకు వేదికైందన్నారు. అక్కడ కమ్యూనిస్టులు లేని కనిపిస్తోందని చెప్పారు. ఈ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిని గెలిపించి శాసనసభకు పంపాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు యోధులు పుచ్చలపల్లి సుందరయ్య బాటలో నడుస్తామన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల ప్రయోజనాల గురించి మాట్లాడేలా శాసనసభ చర్చా వేదిక కావాలంటే అందులో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం అవసరమన్నారు. ఎర్రజెండాకు చెందిన ఎమ్మెల్యేలు చట్ట సభలో ఉంటేనే పేదలు, శ్రామికులు, మహిళలు, సామాజిక తరగతులు, మైనార్టీలు, కార్మికులు, ఉద్యోగులు సమస్యల్ని చర్చకు వస్తాయని తద్వారా పరిష్కారాలు లభిస్తాయన్నారు. కేంద్రంలో మతోన్మాద నియంతృత్వ పాలన సాగుతోందన్నారు. మతాన్ని రాజకీయాల్లో సాధనంగా వాడుకుంటున్న బిజెపిని వచ్చే ఎన్నికల్లో ఓడించేందుకు విపక్షాలన్నీ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ధన రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. పేదలు, కార్మికుల్ని విస్మరించిన పాలకుల్ని దించి పేదల పక్షపాతి సిపిఎం అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు. నోట్‌కు ఓటు కాదు.. కొట్లాడేటోళ్లకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 3.80 లక్షల మంది ఓటర్లుండగా.. అందులో కార్మిక కుటుంబాలవే రెండు లక్షల ఓట్లున్నాయన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, హక్కుల సాధన కోసం పోరాడుతున్న కార్మిక ఉద్యమ నాయకుడైన మల్లికార్జున్‌కు కార్మికులంతా ఓట్లేసి గెలిపిస్తే వేతనాల పెంపు, సదుపాయాల కోసం పాలకుల్ని బతిమాలే అవసరమే ఉండదన్నారు. కంపెనీల్లోనే ఎర్రజెండా.. ఇంటికాడ మా జెండాలే పడుతారని వెకిలి మాటలు అంటున్న వాళ్లకు కార్మిక శక్తి ఏంటో చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. కంపెనీల్లో కార్మిక నాయకుడిగా పనికి రాని ఎమ్మెల్యే బయట పరిపాలకునిగా ఎలా పనికొస్తారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తే కాంగ్రెస్ ఎంపిలు, రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సిపిఎం కొట్లాడిందని గుర్తు చేశారు.

అభ్యర్థి జె.మల్లికార్జున్ మాట్లాడుతూ.. మియాపూర్-సంగారెడ్డి వరకు మెట్రోలైన్ వేయాలని సిపిఎం పాదయాత్ర, ఇతర అనేక పోరాటాలు చేసిన ఫలితంగానే ప్రభుత్వం అంగీకరించిందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం కొట్లాడామన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కార్యదర్శులు గొల్లపల్లి జయరాజు, సత్యం, రాష్ట్ర నాయకులు ఆశాలత, లక్ష్మి, ఎ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కదం తొక్కిన కార్మిక లోకం

సిపిఎం పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి జె మల్లికార్జున్ నామినేషన్ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చారు. ర్యాలీలో కదం తొక్కారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అనేక కంపెనీలకు చెందిన వేలాది మంది కార్మికులు తమ ఉద్యమ నాయకులైన మల్లికార్జున్ గెలుపు కోసం ముందుకు నడిచారు. పట్టణమంతా ఎర్రజెండాల రెపరెపలు కనిపించాయి.

ZAGGLE PREPAID OCEAN SERVICES LIMITED
(Formerly known as Zaggle Prepaid Ocean Services Private Limited)
CIN - U65999TG2011PLC074795
Regd. Office: 301, III Floor, CSR Estate, Plot No.8, Sector 1, HUDA Techno Enclave, Madhapur Main Road, , Hyderabad, Rangareddi Telangana, India, 500081
Tel.: 040 23119049. e-mail : accounts.hyd@zaggle.in | Web site : www.zaggle.in

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన

కంపెనీ యొక్క సభ్యులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సమాయనుసారంగా అమలులోన్న ఇన్‌స్టిట్యూట ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా(సెక్రటరియల్ స్టాండర్డ్-2), (సమయానుసారంగా అమలులోవున్న ఏదేనిచట్టబద్ధమైన సవరణలు, మోడిఫికేషన్స్ (లేదా) రీ-ఎన్‌ఆక్ట్‌మెంట్స్‌తోకలిపి) మరియు/ లేదా ఏదేని ఇతర వర్తించు చట్టాలు,రూల్స్ లేదా రెగ్యులేషన్స్‌చే జారీచేసిన జనరల్ మీటింగ్స్‌పై సెక్రటరియట్ స్టాండర్డ్స్, సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ('ఇకమీదట లిస్టింగ్ రెగ్యులేషన్స్‌గా పేర్కొనబడును) యొక్క రెగ్యులేషన్స్ 44 మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (సామ్మడిగా "ఎంసిఏ సర్కులర్లు"గా పేర్కొనబడును)చే జారీచేసిన జనరల్ సర్క్యులర్స్ నెం.14/2020 తేది. ఏప్రిల్ 8, 2020, నెం.17/2020 తేదీ ఏప్రిల్ 13, 2020, నెం.22/2020 జూన్15, 2020 నెం.33/2020 తేదీ సెప్టెంబర్ 28, 2020చ నెం.39/2020 డిసెంబర్ 28, 202, నెం.02/2021 తేదీజనవరి 13, 2021, నెం.10/2021 జూన్ 23, 2021, నెం.20/2021 తేదీడిసెంబర్ 8, 2021, నెం.03/2022 మే 5,2022, 11/2022 తేదీ 28 డిసెంబర్, 2022 మరియు 09/2023 తేదీ 25 సెప్టెంబర్, 2023 సమయానుసారంగా అమలులోవున్న ఏదేనిచట్టబద్ధమైన సవరణలు, మోడిఫికేషన్స్ (లేదా) రీ-ఎన్‌ఆక్ట్‌మెంట్స్‌తోకలిపి) సవరించినట్లుగా జారీచేసిన చట్టంయొక్క రూల్స్, సర్క్యులర్లు మరియు నోటిఫికేషన్స్ మరియు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్స్) రూల్స్, 2014 ("రూల్స్")లోని రూల్ 20 మరియు 22తో చదవగల కంపెనీల చట్టం, 2013 (చట్టం)లోని సెక్షన్స్ 108, 110 మరియు ఇతర వర్తించు నియమాలను అనుసరించి, ఎంసిఏ సర్క్యులర్స్‌తో అనుసరించి **శుక్రవారం, 3 నవంబర్, 2023 ("కటాఫ్ తేది")**నాటికి కంపెనీ సభ్యుల రిజిస్టర్ లేదా బెనిఫిషియల్ ఓనర్స్‌ల రిజిస్టర్‌లో పేరు కన్పిస్తున్న మరియు కంపెనీ లేదా రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ('ఆర్‌టిఏ') లేదా వారి సంబంధిత డిపాజిటరీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్ ("డిపి")తో వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసిన సభ్యులకు ఇమెయిల్‌చే ద్వారా గురువారం, 09 నవంబర్, 2023న దిగువ పేర్కొన్న తీర్మానాల కొరకు సభ్యుల సమ్మతి కోరుతూ ఎక్స్‌ప్లెనెటరీ స్టేట్‌మెంట్ మరియు సూచనల్లో రిమోట్ ఇ-ఓటింగ్ ('నోటీసు')తోసహా పోస్టల్ బ్యాలెట్ నోటీసులను కంపెనీ డిస్పాచ్ పూర్తిచేసింది. నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (https://www.zaggle.in/), స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు నందు మరియు కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్('కెఫిన్‌టెక్') వెబ్‌సైట్:(https://evoting.kfintech.com) నందు కూడా అందుబాటులో వుంది.

ఐటం నెం.	రిజల్యూషన్	వివరణ
1.	స్పెషల్ రిజల్యూషన్	జాగిల్ ప్రీపెయిడ్ ఓసియన్ సర్వీసెస్ లిమిటెడ్ ("కంపెనీ") యొక్క జాగిల్ ఎంప్లాయి స్టాక్ ఆప్షన్ స్కీమ్ 2022 ("జాగిల్ ఈఎస్ఓపి 2022" లేదా "స్కీమ్") లో సవరణల కొరకు ఆమోదం
2.	స్పెషల్ రిజల్యూషన్	జాగిల్ ఎంప్లాయి స్టాక్ ఆప్షన్ స్కీమ్ 2022 ("జాగిల్ ఈఎస్ఓపి 2022" లేదా "స్కీమ్") క్రింద ఏదేని ఒకసంవత్సరం కాలంలో కంపెనీ యొక్క జారీచేసిన మూలధనంలో 1% మించిన గుర్తించిన ఎంప్లాయిలకు అప్షన్ మంజూరు కొరకు ఆమోదం
3.	స్పెషల్ రిజల్యూషన్	జాగిల్ ఎంప్లాయి స్టాక్ ఆప్షన్ స్కీమ్ 2022 ("జాగిల్ ఈఎస్ఓపి 2022" లేదా "స్కీమ్") యొక్క ధృవీకరణ
4.	స్పెషల్ రిజల్యూషన్	జాగిల్ ఎంప్లాయి స్టాక్ ఆప్షన్ స్కీమ్ 2022 ("జాగిల్ ఈఎస్ఓపి 2022" లేదా "స్కీమ్") క్రింద మంజూరైన వివిధ ఆప్షన్ల కొరకు ఎక్సర్‌సైజ్ ప్రైస్ యొక్క రీప్రైసింగ్.

కొనసాగుతున్న కోవిడ్-19 మహమ్మారి దృష్ట్యా మరియు ఎంసిఏ సర్క్యులర్‌ల అవసరానికి అనుగుణంగా, పోస్టల్ బ్యాలెట్ ఫారమ్‌లతో పాటు పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క భౌతిక కాపీ మరియు ప్రీ-పెయిడ్ బిజినెస్ ఎన్వలప్‌లు ఈ పోస్టల్ బ్యాలెట్ కోసం సభ్యులకు పంపబడలేదు మరియు తదనుగుణంగా, సభ్యులు కెఫిన్‌టెక్‌చే అందించిన విధంగా మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియద్వారా వారి సమ్మతి లేదా అసమ్మతిని తెలియజేయాలి.

రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి **శుక్రవారం, 10 నవంబర్, 2023 ఉ.9:00 గంటల(ఐఎస్టీకి)** ప్రారంభై **శనివారం, 09 డిసెంబర్, 2023న సా.05:00 గంటల(ఐఎస్టీకి)** వరకు ముగుస్తుంది. ఈ వ్యవధిలో, సభ్యులు తమ ఓటు(ల)ను ఎలక్ట్రానికల్లీ వేయవచ్చు. ఆ తర్వాత ఓటింగ్ కోసం రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ కెఫిన్‌టెక్ ద్వారా నిలిపివేయబడుతుంది.

సభ్యుడు తీర్మానంపై ఓటు వేసిన తర్వాత, దానిని మార్చడానికి లేదా మళ్లీ ఓటు వేయడానికి సభ్యుడు అనుమతించబడడు. రిమోట్ ఇ-ఓటింగ్ కోసం వివరణాత్మక సూచనలు నోటీసులో అందించబడ్డాయి. సభ్యులు తమ సమ్మతి లేదా అసమ్మతిని తెలియజేసేటప్పుడు నోటీసులో పేర్కొన్న సూచనలను జాగ్రత్తగా చదవాలని మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా **శనివారం, 09 డిసెంబర్, 2023 సా.5:00 గంటలకు** (ఐఎస్టీకి) పని గంటలు ముగిసేలోపు ఓటు వేయాలని అభ్యర్థించారు.

శుక్రవారం, 3 నవంబర్, 2023 ("కటాఫ్ తేదీ")నాటికి సభ్యుల ఓటింగ్ హక్కులు కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో వారు కలిగిఉన్న ఈక్విటీ షేర్లకు అనులోమానుపాతంలో ఉండాలి, కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో లేదా కటాఫ్ తేదీనాటికి డిపాజిటరీలు నిర్వహించే బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు కనిపించే వ్యక్తి (రిజిస్ట్రేషను చేయని కారణంగా ఈ నోటీసును అందుకోని సభ్యులతో సహా, కంపెనీ లేదా డిపాజిటరీలు/డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో ఇ-మెయిల్ చిరునామా) రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే ఓటు వేయడానికి అర్హులు. రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను న్యాయమైన మరియు పారదర్శకంగా నిర్వహించడం కోసం స్క్రూటినైజర్‌గా కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డు మెసర్స్ ఎస్.ఎస్.రెడ్డి & అసోసియేట్స్ (ఫర్మ్ రిజిస్ట్రేషన్ నెంబరు ఎస్2008ఏపి101300), ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్, హైదరాబాద్ నుండి ఎస్.సర్వేశ్వర్ రెడ్డి (సి.పి.నెం.7478, ఎం.నెం. ఎఫ్12619) వారిని నియమించారు.

కటాఫ్ తేదీ నాటికి షేర్‌లను కలిగిఉన్న ఎవరైనా మరియు ఎలక్ట్రానిక్ పంపిన తేదీ తర్వాత ఈ నోటీసును అందుకోని వారు, నోటీసులో పేర్కొన్న సూచనలను అనుసరించడం ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చు (అనగా, కంపెనీ వెబ్‌సైట్: https://www.zaggle.in/) లో అందుబాటులో ఉంటుంది లేదా haripriya.singh@zaggle.in లేదా shyam.kumar@kfintech.com వారికి అభ్యర్థనను పంపవచ్చును. అయితే, రిమోట్ ఇ-ఓటింగ్ కోసం ఒక వ్యక్తి ఇప్పటికే ఎన్ఎస్‌డిఎల్ లేదా సిడిఎస్ఎల్‌తో నమోదు చేసుకున్నట్లయితే, నోటీసులో అందించిన సూచనల ప్రకారం ఓటు వేయడానికి ఇప్పటికే ఉన్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు. కంపెనీ/ఆర్‌టిఏ/ డిపితో తమ ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేసుకోని సభ్యులు క్రింది సూచనలను అనుసరించవచ్చు:

ఫిజికల్ హోల్డింగ్	రిజిస్టరింగ్ ఇ-మెయిల్ ఐడి కొరకు మీ పేరు, ఫోలియో నెం., షేర్ సర్టిఫికేట్ స్కాన్డ్ కాపీ (ఫ్రంట్ & బ్యాక్), పాన్ మరియు ఆధార్ కార్డు (సెల్ఫ్ అటెస్టెడ్ స్కాన్డ్ కాపీ)ను కల్పిస్తూ haripriya.singh@zaggle.in వద్ద కంపెనీకి మరియు einward.ris@kfintech.com వద్ద కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఆర్టీఏ అభ్యర్థను పంపించాలి.
డిమ్యాట్ హోల్డింగ్	దయచేసి మీ డిపిని సంప్రదించి, మీ డిపి సూచించిన ప్రక్రియ ప్రకారం మీ ఇ-మెయిల్ చిరునామాను మీ డీమ్యాట్ ఖాతాలో నమోదు చేసుకోండి.

పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు కంపెనీ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం, 12 డిసెంబర్, 2023న లేదా ముందుగా ప్రకటించబడతాయి. స్క్రూటినైజర్ యొక్క నివేదికతోపాటు ఫలితాలు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో ప్రదర్శించబడతాయి మరియు కంపెనీఈక్విటీ షేర్లు జాబితా చేయబడిన చోట స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియజేయబడతాయి. అదనంగా, ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్: https://www.zaggle.in/ నందు మరియు కెఫిన్‌టెక్ వెబ్‌సైట్: https://evoting.kfintech.comలో కూడా అప్‌లోడ్ చేయబడతాయి.

రిమోట్ ఇ-ఓటింగ్ వసతికు సంబంధించిన ఏవేని ప్రశ్నల విషయంలో, తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూస్) మరియు https://www.evoting.kfintech.com యొక్క డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద లభించు వాటాదారులకు ఇఓటింగ్ యూజర్ మ్యానువల్స్‌ను చూడవచ్చును లేదా శ్రీ. ఎన్ శ్యాంకుమార్, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, టెలిఫోన్ నెం.18003094001, ఇమెయిల్ ఐడి: einward.ris@kfintech.com లేదా శ్రీ Ms. హరిప్రియా కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్, జాగిల్ ప్రీపెయిడ్ ఓసియన్స్ సర్వీసెస్ లిమిటెడ్, 301, 3వ అంతస్తు, సిఎస్ఆర్ ఎస్టేట్, ప్లాట్ నెం.8, సెక్టార్ 1, హుడా టెక్నో ఎన్‌క్లేవ్, మదాపూర్‌మెయిన్ రోడ్, రంగారెడ్డి హైదరాబాద్, తెలంగాణ ఇండియా-5000081 ఫోన్ నెం.040-23119049, ఇమెయిల్ ఐడి: haripriya.singh@zaggle.in

For and on behalf of
Zaggle Prepaid Ocean Services Limited
Sd/-
Hari Priya
Company Secretary and Compliance officer

Date : 09-11-2023
Place: Hyderabad

బిఆర్ఎస్ ఓటమి భయంతోనే ఐటి దాడులు

- సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ ఓటమి భయంతోనే ఐటి దాడులు నిర్వహిస్తోందని సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో ఐటి రైడ్స్, తుమ్మల నాగేశ్వరరావు ఇంట్లో పోలీసులు ఉద్దేశపూర్వకంగా సోదాలు చేయడం సరైన విధానం కాదని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఓటమి భయంతోనే బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ అభ్యర్థుల ఇళ్లలో ఐటి దాడులు చేయిస్తోందని విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు కుమ్మక్కై రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటి దాడులు చేయబోమంటూనే ఆ రెండు పార్టీలు... కాంగ్రెస్ అభ్యర్థులను భయపెట్టాలని చూస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ నేతల ఇండ్లపై ఐటీ దాడులు దేనికి సంకేతమని ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతల ఇళ్లపై ఐటీ రైడ్స్ ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న భయంతో బెంబేలెత్తిన బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ అభ్యర్థులను భయపెట్టేందుకు ఈ దాడులకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఐటి దాడులను ఎఐసిసి మీడియా కమిటీ చైర్మెన్ అజయ్‌కుమార్, పిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి, అధికార ప్రతినిధి రామ్మోహన్‌రెడ్డి ఖండించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే కాంగ్రెస్ వాళ్లపై దాడులు చేసిన వారికి తగిన మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు.

బిఆర్ఎస్ అంటే అమ్మకం

- డిసెంబర్ 9న ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- బిఆర్ఎస్‌ను ప్రజలు బొంద పెట్టాలి
- టిడిపి శ్రేణులు కలిసి రావాలి
- టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇచ్చిన మాట తప్పకుండా కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇస్తే.. బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకొని దాచుకుంటుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలిపారు. నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తిందన్నారు. ఇక మూడవసారి కూడా కెసిఆర్‌కు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అమ్ముకొని కుల్లగొడతాడని స్పష్టం చేశారు. నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌ను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా సభా వేదికపై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమాండ్ల యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నిండిన పాలకుర్తి ప్రజలను చూస్తుంటే దొరల గడీలను బద్దలు కొట్టడం ఖాయమనిపిస్తోందని అన్నారు. 1200 మంది ఆత్మబలి దానాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో మిగులు బడ్జెట్ ఉన్నప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు రాచరిక పాలనను కొనసాగిస్తూ కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అక్రమ కేసులను కొట్టివేయిస్తామని భరోసా ఇచ్చారు. దయాకర్‌రెడ్డి తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో డీలర్ నుంచి డాలర్లకు ఎదిగారని, పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను పూర్తి చేయకుండానే రూ.250 కోట్లను దోచుకున్నారని ఆరోపించారు. నమ్మక ద్రోహి, మిత్ర ద్రోహి అని దయాకర్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. శుత్రువులతో చేతులు కలిపి, కుట్రలు చేసి తనను జైలుకు పంపించాడని, దయాకర్‌రావు ఎన్ని జిమ్మిక్కులు చేసినా పాలకుర్తి గడ్డపై ఈ సారి ఓటమి తప్పదన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనను అంతమందించేందుకు టిడిపి శ్రేణులు కాంగ్రెస్‌తో కలిసి రావాలని పిలుపు నిచ్చారు. పేదలకు న్యాయం జరగాలన్నా, సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా.. కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు.

ఎర్రబెల్లి దయాకర్ రావు.. ఝాన్సీ రెడ్డికి భారతదేశ వారసత్వం రాకుండా అడ్డుకున్నారని, ప్రజల అండను, నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఝాన్సీ రెడ్డి తన కోడలు యశస్విని రెడ్డిని రాజకీయాల్లోకి తీసుకు వచ్చారని తెలిపారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తుందని నిరూపిస్తే నాతోపాటు యశస్విని రెడ్డి నామినేషన్‌లను ఉపసంహరించుకుంటామని, నిరూపించక పోతే సిఎం కెసిఆర్.. ప్రొఫెసర్ జయశంకర్ సాక్షిగా హన్మకొండలో ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి, నియోజకవర్గ నాయకులు శోభారాణి, సోమేశ్వరరావు, కాకిరాల హరిప్రసాద్, రాపాక సత్యనారాయణ, నిరంజన్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, అనుముల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మైనార్టీ డిక్లరేషన్'ను విడుదల చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆరు నెలల్లోపు కులగణన నిర్వహిస్తాం

- మైనార్టీలతో సహా ఒబిసిలకు న్యాయమైన రిజర్వేషన్లు
- రూ.4 వేల కోట్ల బడ్జెట్.. ప్రత్యేక మైనార్టీ సబ్‌ప్లాన్
- మైనార్టీలకు కాంగ్రెస్ డిక్లరేషన్ హామీ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు కులగణన నిర్వహిస్తామని మైనార్టీలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. మైనార్టీలతో సహా ఒబిసిలకు న్యాయమైన రిజర్వేషన్లు కల్పిస్తామని మైనార్టీ డిక్లరేషన్‌లో పేర్కొంది. దీంతోపాటు మైనార్టీలకు రూ. నాలుగు వేల కోట్ల బడ్జెట్ కేటాయించడంతో పాటు ప్రత్యేక మైనార్టీ సబ్‌ప్లాన్ రూపొందిస్తామని తెలిపింది. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఓ పంక్షన్‌హాల్‌లో టిపిసిసి అధ్యక్షులు, ఎంపి ఎనుముల రేవంత్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, అభ్యర్థులు ఆజహరుద్దీన్, సునీతారావు, రోహిన్‌రెడ్డి, నాయకులు నిజాముద్దీన్, ఉజ్మాషాకీర్, అలీ మస్కతి తదితరులు 'మైనార్టీ డిక్లరేషన్'ను విడుదల చేశారు. అందులోని కొన్ని ముఖ్యాంశాలు

- నిరుద్యోగ మైనారిటీ యువత, మహిళలకు సబ్సిడీ రుణాలను అందించేందుకు ఏడాదికి రూ. 1,000 కోట్లు
- అబ్దుల్ కలాం తౌఫా-ఎ-తలీమ్ పథకం ఎంఫిల్ పూర్తి చేస్తున్న ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, ఇతర మైనార్టీ యువతకు రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం.
- పిహెచ్‌డి విద్యార్థులకు అదనంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత లక్ష, గ్రాడ్యుయేషన్‌కు రూ.25 వేలు, ఇంటర్‌కు రూ.15 వేలు,10వ తరగతికి రూ.10 వేలు.
- తెలంగాణ సిక్కు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను స్థాపించి, మైనార్టీ సంస్థల్లో ఖాళీలను భర్తీ.
- ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేక డిఎస్‌సి.
- ఇమామ్‌లు, మ్యూజిన్‌లు, ఖాదీమ్‌లు, పాస్టర్లు, గ్రంథిలతో సహా అన్ని మతాల పూజారులకు నెలవారీ గౌరవ వేతనం రూ.10 వేల నుంచి రూ.12 వేలు.
- వక్ఫ్ బోర్డు యొక్క భూమి, ఆస్తి రికార్డులను డిజిటలైజ్
- వక్ఫ్ బోర్డ్ యొక్క ఆక్రమణకు గురైన ఆస్తులను తిరిగి తీసుకుంటాం.
- ముస్లిం, క్రిస్టియన్ శ్మశాన వాటికల కోసం భూమి
- ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద ఇండ్లులేని మైనార్టీ కుటుంబాలందరికీ ఇంటి స్థలం. దాని నిర్మాణానికి రూ.ఐదు లక్షలు.
- ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు ఇతర మైనార్టీలకు చెందిన కొత్తగా పెళ్లైన జంటలకు రూ.1.6 లక్షల సహాయం .
- పాత నగరంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (క్యూక్యూఎస్‌యూడీఏ) ఏర్పాటు.

ప్రచారానికి పిఎంతో పాటు కేంద్ర మంత్రులు : ఎన్‌వి సుభాశ్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, అమిత్‌షా, కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వరుసగా రాబోతున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాశ్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 11న ప్రధాని మోడీ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సభలో పాల్గొంటారని చెప్పారు. మునుగోడు, పాలకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల్లో కేంద్ర మంత్రులు అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూపాల, అశ్వినికుమార్ చౌబే పాల్గొంటారని తెలిపారు. ప్రచారానికి మరికొంత మంది జాతీయ నేతలూ రాబోతున్నారని చెప్పారు.

బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే

- ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులపై ఐటి దాడులు
- ప్రజా ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యం
- మీట్ ద ప్రెస్‌లో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేననీ, ఆ పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులపై ఐటి, ఇడి దాడులే అందుకు నిదర్శనమని అన్నారు. వాళ్ళ బిఆర్ఎస్‌లో ఉన్నపుడు ఈ దాడులు ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజె) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో చాడ వెంకట్‌రెడ్డితో మీట్ ద ప్రెస్ నిర్వహించారు. ఐజెయు స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజిద్ సమన్వయకర్తగా వ్యవహరించగా, టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విరాహత్‌అలీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణతోపాటు మరో నాలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలు దేశానికి దశ దిశ చూపిస్తాయని చెప్పారు. ప్రపంచ రికార్డ్ అంటూ చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు కుంగిపోయిన రికార్డ్ సాధించిందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ అమలు కావడం లేదన్నారు. ధనిక రాష్ట్రంలో పేదల ఆదాయం ఎందుకు పెరగడం లేదని అడిగారు. మునుగోడు ఎన్నికల సమయంలో ప్రగతిశీల శక్తులతో కలిసి పనిచేస్తామన్న సిఎం కెసిఆర్ ఆ తర్వాత మాట తప్పారని విమర్శించారు. అన్ని గ్రామాలకూ మిషన్ భగీరథ నీళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమన్నారు. భూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలనీ, సామాజిక న్యాయం కావాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌ను అమలు చేయకుండా, దళితబంధు, బిసి బంధు అమలు చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు బడా బాబుల కోసమా?, బడుగుల కోసమా? అన్నది అర్థం కావడం లేదన్నారు. ధరణి లొసుగుల తొలగింపునకు కొత్త ప్రభుత్వంలో కృషి చేస్తామని అన్నారు. బిఆర్ఎస్ మాటలతోనే కడుపు నింపుతోందని చెప్పారు. నిరుద్యోగ భృతిని అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల్లో ధన ప్రభావం పెరిగిందని, నైతిక విలువలు కరువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాసేవకులు కనుమరుగయ్యారని, ప్రజాభక్షకులు, రౌడీలు, గూండాలు రాజకీయాల్లోకి వస్తున్నారని చెప్పారు. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగం నిరాదరణకు గురవుతున్నదని, ఆర్ఎస్ఎస్ ఎజెండాను కేంద్రం అమలు చేస్తున్నదని అన్నారు. సాయిబాబా, వరవరరావు వంటి వారిపై రాజద్రోహం కేసు పెట్టారని, స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లయినా ఇంకా రాజద్రోహం చట్టాలేంటని ప్రశ్నించారు. రాచరిక పాలనలో ఉన్నామా? అని అడిగారు. ఈ ఎన్నికల్లో సిపిఐ,సిపిఎం కలిసి పోటీ చేయాలని నిర్ణయించినా విధిలేని పరిస్థితుల్లోనే అది సాధ్యం కాలేదన్నారు. అనివార్య, తప్పనిసరి పరిస్థితుల్లోనే కొత్తగూడెం, రెండు ఎమ్మెల్సీలకు కాంగ్రెస్‌తో ఒప్పందం కుదిరిందని చెప్పారు. ఎన్నికల వరకే పొత్తులని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

బుల్డోజర్ మీద వెళుతున్న బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్ గౌడ్

బిజెపి పైత్యం

బుల్డోజర్లతో ఆ పార్టీ అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పేదల గుడిసెలను బుల్డోజర్లతో కూల్చివేస్తున్న బిజెపి పైత్యం పతాకస్థాయికి చేరుకుంది. పటాన్‌చెరు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి టి నందీశ్వర్ గౌడ్ బుల్డోజర్లతో భారీ ర్యాలీ చేపట్టి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కేంద్రమంత్రి రావు సాహెబ్ దాన్వేతో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

అప్పుల్లో దానం.... కారు లేని మల్లారెడ్డి

- ఎన్నికల అఫిడవిట్లో సిత్రాలే సిత్రాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అబద్దాలు ఆడినా అతికినట్టుండాలే అని ఎనకటికి ఒక సామెత ఉంది. తిమ్మిని బమ్మిని చేయడంలో నాలుగాకులు ఎక్కువ చదివిన మన నేతలకు అబద్దాలను నిజాలుగా నమ్మించడంలో ఘనాపాటీలు.. తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో పోటీబడుతున్న అభ్యర్థుల అఫిడవిట్లు ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. రోల్స్ రాయల్, మెర్సిడర్ బెంజ్, ఆడి లాంటి ఖరీదైన కారుల్లో తిరిగే నేతలు సైతం తమకేమి లేదని ఎన్నికల్లో అఫిడవిట్లు దాఖలు చేస్తూ జనం చెవిలో పువ్వులు పెడుతున్నారు.

కారు కూడా లేని మంత్రి మల్లారెడ్డి

ఒకనొక టైమ్‌లో పాలమ్మిన మంత్రి మల్లారెడ్డి నేడు కోట్లకు పడగలెత్తాడు. ల్యాండ్ సెటిల్ మెంట్ల నుంచి విద్యాసంస్థల వరకు ఈయన చేయని వ్యాపారం అంటూ లేదు. ఈ మధ్యన సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీట్ దిప్రెస్ కార్యక్రమంలో ల్యాండ్ కబ్జాలకు సంబంధించి ఆయనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ " తనకే 700 ఎకరాల భూమి ఉంది. భూ కబ్జాలు చేయాల్సిన అవసరం లేదు" అని కుండ బద్దలు కొట్టారు. హైదరాబాద్ చుట్టు పక్కల కనీసం రూ. కోటి నుంచి రూ. పది కోట్ల వరకు భూముల ధరలు పలుకుతున్నాయి. మంత్రి గారు చెప్పిన లెక్కల ప్రకారం చూసినా ఆస్తి విలువ ఎంతుంటుందో ఊహించుకోవచ్చు. తాజాగా సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లో మాత్రం తనకు సొంతగా కారైనా లేదని చెప్పారు. రూ. 90 కోట్ల స్థిరాస్థులు ఉన్నాయని ఆఫిడవిట్లో పేర్కొన్నారు. అందులో రూ.38 కోట్లు తన భార్య కల్పన పేరున ఉన్నాయని తెలిపారు. అయితే తన పేరున ఒక్క రూపాయికి కూడా నగదు లేదని పేర్కొన్నారు. వందల కోట్ల భూములు తనకు ఉన్నాయని స్వయంగా ఒప్పుకున్న మంత్రి గారు అఫిడవిట్లో మాత్రం కనీసం కారు కూడా లేదని పేర్కొన్నారు.

అప్పుల్లో దానం నాగేందర్

1994 నుంచి 2018 సాధారణ ఎన్నికల వరకు ఆసీఫ్‌నగర్, ఖైరతాబాద్ నియోజకవర్గాల నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర దానం నాగేందర్‌ది. వైఎస్ రాజశేఖర రెడ్డి, అనంతరం రోశయ్య మంత్రి వర్గాల్లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసారు. నిత్యం ఖరీదైన కార్లు, విమానాల్లో ప్రయాణం చేసే కార్పొరేట్ మంత్రికి స్థిర చరాస్థుల కంటె అప్పులే ఎక్కువగా ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. తన పేరున రూ.22 కోట్ల ఆస్తులుండగా, బ్యాంకులు, వివిధ సంస్థల్లో రూ.47 కోట్ల అప్పులున్నాయని తెలిపారు. తన భార్య అనిత పేరున ఉన్న స్థిర, చరాస్థులు సైతం తనుకు ఉన్న అప్పుల కంటె తక్కువగా ఉన్నాయని చెప్పడం గమనార్హం.

భారత్‌లో వ్యాపారాన్ని కొనసాగిస్తాం

- డిస్నీ సిఇఒ వెల్లడి

న్యూయార్క్ : భారత్‌లో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తామని డిస్నీ సిఇఒ బాబ్ ఐగర్ స్పష్టం చేశారు. అమెరికాకు చెందిన ఈ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ డిస్నీ భారత్‌లోని తన వ్యాపారాలను విక్రయించనుందని గత కొన్ని రోజులుగా వస్తున్న ఊహాగానాలను ఐగర్ ఖండించారు. తమ వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. భారత్‌లో తమ వ్యాపారం సజావుగా సాగుతోందని.. లాభాలను ఆర్జిస్తున్నామన్నారు. అత్యధిక జనాభా కలిగిన భారత్‌లో మార్కెట్ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు.

బోసిబోయిన సచివాలయం

- ఎన్నికల ప్రచారంలో సిఎం, మంత్రులు
- సన్నాహాల్లో ఉన్నతాధికారులు
- మచ్చుకూ కనపడనివైనం
- మరో నెల రోజులూ ఇంతే
- ఎన్నికల ఎఫెక్ట్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశల సౌధం.. మన పరిపాలనా భవనం..కొత్త సచివాలయం.. నేడది బోసిబోతోంది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారుల్లేక కళతప్పింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, అఖిల భారత సర్వీసుల అధికారులు కానరాక వెలవెలబోతోంది. వందలాది గదులతో కూడిన నూతన సచివాలయం, కొద్దిపాటి మందితో పనిచేస్తోంది. సాధారణ రోజుల్లోనైతే ఉదయం ఎనిమిది గంటలు అయిందంటే చాలు, మంత్రులు, అధికారులు, సాధారణ ప్రజలు, సందర్శకుల సందడి అంతాఇంతా కాదు. భవనంలోని లోపలి అంతస్థుల్లోని వరండాల్లో ఎప్పుడూ అధికారులు, జనంతో వాతావరణం కన్నులునిండుగా ఉండేది. ఇప్పుడా హడావిడి తగ్గింది. మంత్రుల వాహన చప్పుళ్లు లేవు. ఐఎఎస్‌ల హడావిడి అంతకన్నా లేదు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాత్రం ప్రతిరోజూ వస్తున్నా, తన పనిలో తాను నిమగ్నమవుతున్నారు. సచివాలయంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నీ కొద్దిమంది ఉద్యోగులతో కనిపిస్తున్నాయి. అక్టోబరు చివరి వారంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి క్రమేణా గ్రామాలు, జిల్లాల నుంచి వచ్చే సందర్శకుల సంఖ్యతగ్గిపోతూ వస్తోంది. ఇప్పుడసలే కనిపించడం లేదు. ప్రభుత్వ శాఖల ప్రధాన అధిపతుల (హెచ్‌ఒడిలు) కార్యాలయాలూ ఇదే కోవలోకి వస్తాయి. ఈ నెల మూడున నోటిఫికేషన్ రాకతో అప్పుడప్పుడు కనిపించే సీనియర్ అఖిల భారత సర్వీసులు అధికారులు సైతం తట్టా, బుట్టా సర్దుకుని ఎన్నికలు జరుగుతున్న ఇతర రాష్ట్రాలకు తరలిపోయారు. సాధారణ. ఆర్థిక వ్యవహారాలను పర్యవేక్షించే పరిశీలకులుగా భారత ఎన్నికల సంఘం విధులు కేటాయించడంతో ఆయా రాష్ట్రాల్లో మకాం వేశారు. ప్రధానంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు అంతా దేశంలో ఇప్పుడు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో ఎక్కడో ఒకచోట ఎన్నికల డ్యూటీలో నిమగ్నమయ్యారు. దీంతో సచివాలయంలో కోలాహలం తగ్గిపోయింది. సచివాలయం ప్రధాన గేట్ల వద్ద పోలీసుల అరుపులు లేదు. సిసి కెమెరాలు ఇప్పుడు జనంలేని ఫోటోలు తీసుకుంటు, వీడియోలను రికార్డ్ చేస్తున్నాయి. ఫుటేజీ ఎప్పటికైనా అవసరమే కదా ? చుట్టూ ఉన్న రోడ్లన్నీ దాదాపు ఉద్యోగులు ఉదయం వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు తప్ప మిగతా సమయాల్లో నిర్మానుష్యంగానే కనిపిస్తున్నాయి. కొంత మంది అధికారులు, స్టాఫ్‌తో సాధారణ విధులు మాత్రమే జరుగుతున్నాయి. నిషిద్ధ ప్రాంతం (ప్రొహిబిటెడ్ ఏరియా)లా కనిపిస్తోంది. సెక్రెటరీయేట్‌లో దాదాపు 32 ప్రధాన ప్రభుత్వ శాఖలు, మరో 30 అనుబంధ సంస్థలకు చెందిన వేలాది మంది ఉద్యోగులు విధుల్లో ఉంటారు. ఎన్నికల కోడ్‌తో సాధారణ అధికారిక కార్యకలాపాలు తగ్గాయి. ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ మాత్రమే కొంత జరుగుతోంది. గ్రామాలు, మండలాలు, జిల్లాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఉన్న సిఎం, మంత్రులు, ఇతరులూ సచివాలయం వైపు ముఖం పెట్టడం లేదు. అసలు అక్కడికి రాకపోతే పనేకాదు అనే పరిస్థితి నుంచి, ఇప్పుడక్కడికి పోవడం అంటే సమయాన్ని వృధా చేసుకోవడమనే స్థాయికి చేరింది. అక్కడికి వచ్చినా చేసేది ఏమీ ఉండదనే సంగతి తెలిసిందే. ఎన్నికల నియామవళి కారణంగా అధికారిక విధుల్లో సిఎం, మంత్రులు పాల్గొనకూడదు. దీంతోనే మంత్రులు క్వార్టర్లు, ఇళ్ల నుంచి రాజకీయ ప్రచార కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారులు భారత ఎన్నికల సంఘంతో వీడియోకాన్ఫరెన్స్‌లు నిర్వహించడం కోసం అప్పుడప్పుడు ఇక్కడికి వస్తున్నారు. ఒక్కోసారి బిఆర్‌కెఆర్ భవన్ నుంచే నడిపిస్తుండటం గమనార్హం.

అపోలో హాస్పిటల్స్ లాభాల్లో 14% వృద్ధి

Apollo HOSPITALS

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో అపోలో హాస్పిటల్స్ ఏడాదికేడాదితో పోల్చితే 14 శాతం వృద్ధితో రూ.233 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.204 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.4,251 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ2లో 14 శాతం పెరిగి రూ.4,846.9 కోట్లుగా చోటు చేసుకుందని ఆ సంస్థ గురువారం వెల్లడించింది. వచ్చే నాలుగో త్రైమాసికంలో తమ డిజిటల్ హెల్త్ వేదిక అపోలో హెల్త్‌కో లాభాల్లోకి రానుందని అపోలో హాస్పిటల్స్ అంచనా వేసింది. సెప్టెంబర్ 27న కోల్‌కత్తా, సోనాపూర్‌లోని రెండు మల్టీ స్పెషాలిటీ హాస్పిటళ్లను కొనుగోలు చేసింది. వీటి సామర్థ్యం 325 పడకలుగా ఉన్నాయి. పూణెలోని కొత్త హాస్పిటల్‌లో రూ.675 కోట్లతో 250 పడకలను పెంచనున్నట్లు పేర్కొంది. దీంతో మహారాష్ట్రలోని ముంబయి, పూణె, నాసిక్‌లోని తమ హాస్పిటల్స్‌లో 1000 పడకలకు విస్తరించనున్నట్లు వెల్లడించింది. గురువారం బిఎస్ఇలో అపోలో హాస్పిటల్స్ షేర్ 3.78 శాతం పెరిగి రూ.5,304 వద్ద ముగిసింది.

ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్‌కు రూ.77 కోట్ల రెవెన్యూ

కూలింగ్ సొల్యూషన్స్ సంస్థ ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.77.02 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.67.31 కోట్ల రెవెన్యూ ప్రకటించింది. ఇదే సమయంలో రూ.4.63 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం త్రైమాసికంలో రూ.4.47 కోట్లుగా నమోదయ్యింది. 2023-24 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో 18.23 శాతం వృద్ధితో రూ.132.22 కోట్ల రెవెన్యూ ఆర్జించినట్లు ఐస్‌మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ సిఎం చంద్రకాంత్ పటేల్ తెలిపారు.

గ్రాన్యూల్స్ ఇండియా లాభాల్లో తగ్గుదల

ప్రముఖ ఔషద ఉత్పత్తుల కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియా 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 30 శాతం తగ్గుదలతో రూ.10.21 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.14.51 కోట్ల చొప్పున లాభాలు నమోదు చేసింది.

ఇంతక్రితం జూన్ త్రైమాసికంలో రూ.4.79 కోట్ల లాభాలు ప్రకటించింది. క్రితం క్యూ2లో కంపెనీ రెవెన్యూ 3 శాతం పెరిగి రూ.118.95 కోట్లుగా నమోదయ్యింది. తమ కంపెనీ ఐటి భద్రతను మెరుగుపర్చుతున్నామని గ్రాన్యూల్స్ ఇండియా సిఎండి డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి అన్నారు.

హెచ్‌ఎఎల్‌తో ఎయిర్‌బస్ భాగస్వామ్యం

పూణె : ప్రభుత్వ రంగంలోని హిందుస్థాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్) భాగస్వామ్యం కుదర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఇరు సంస్థలు సంయుక్తంగా భారత్‌లో విమానాల మెయింటనెన్స్, రిపేర్ అండ్ ఓవరాల్ (ఎంఆర్ఒ) సర్వీసింగ్ సేవలను అందించనున్నాయి. భారత విమానయాన రంగంలో ఎంఆర్ఒ పరిశ్రమ వృద్ధికి మద్దతు లభించనుంది. హెచ్ఎల్ విజన్‌లో భాగంగా ఎంఆర్ఒ హబ్‌ను ఏర్పాటు చేయనుందని.. ఇందుకోసం తమ నాసిక్ సంస్థ కృషి చేయనుందని హెచ్ఎల్ సిఇఒ సాకేత్ చతుర్వేది పేర్కొన్నారు. భారత్‌లో విమానయాన రంగం పెరుగుతున్న నేపథ్యంలో బలమైన ఎంఆర్ఒ కేంద్రాలు అవసరమని ఎయిర్‌బస్ ఇండియా ప్రెసిడెంట్, ఎండి రెమి మిలార్డ్ అన్నారు.

ఆన్‌లైన్ చాట్ వేదిక ఒమెగల్ మూసివేత

న్యూయార్క్ : ఆన్‌లైన్ చాట్ వేదిక ఒమెగల్ మూత పడింది. దీంతో 14 ఏళ్ల ఆ సంస్థ ప్రస్థానానికి ముగింపు పలికినట్లయ్యింది. తమ వెబ్‌సైట్‌ను ఇక ఎంతోకాలం నడిపే ఆర్థిక స్థోమత, మానసిక భారాన్ని తట్టుకునే సామర్థ్యం తమకు లేదని ఆ సంస్థ వ్యవస్థాపకుడు లీఫ్ కే బ్రూక్స్ పేర్కొన్నారు. అపరిచితులు ఆన్‌లైన్ వేదికగా కలుసుకుని, కనెక్ట్ కావడానికి వీలుగా బ్రూక్స్ 18 ఏళ్ల వయస్సులోనే 2009లో దీన్ని రూపొందించడం విశేషం.

కళాశాల భవనంపై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కళాశాల భవనంపై నుంచి దూకి ఓ ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సంజయ్ (21) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలో సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. కాగా బుధవారం రాత్రి అతను కళాశాల భవనం నాలుగో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు యత్నించాడు. దాంతో తీవ్రంగా గాయపడ్డ సంజయ్‌ను స్థానికంగా ఉన్న సిఎంఆర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం నారాయణ హృదయాలయకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సంజయ్ మృతి చెందాడు. ప్రేమ వ్యవహారమే కారణమని సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో తల్లీ, ఇద్దరు చిన్నారుల మృతి

- మరో చిన్నారికి తీవ్ర గాయాలు
- కాళ్లకల్ గ్రామ శివారులో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఓవర్‌టేక్ చేస్తున్న లారీ స్కూటీని ఢీ కొట్టడంతో తల్లి, ఇద్దరు పిల్లలు అక్కడికక్కడే మృతిచెందారు. మరో చిన్నారి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ జాతీయ రహదారిపై గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ పట్టణంలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన మలైకా (30), ఆమె కుమారుడు అగుమీర్ అద్నాన్(11), కుమార్తెలు రొకియా సుల్తానా(9), సిద్రా (7)తో కలిసి తన స్కూటీపై హైదరాబాద్‌లోని బంధువుల ఇంట్లో శు భకార్యానికి వెళ్లారు. గురువారం ఉదయం పది గంటల ప్రాంతంలో హైదరాబాద్ నుంచి తిరిగి మెదక్‌కు వస్తున్నారు. మార్గమధ్యలోని కాళ్లకల్ గ్రామ శివారులో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. రోడ్డుపై సిమెంట్ దిమ్మెలను హైవేవారు ఏర్పాటు చేశారు. వీరు ప్రయాణిస్తున్న స్కూటీని వెనుక నుంచి వచ్చిన లారీని డ్రైవర్ స్పీడ్‌గా నడిపి ఢీకొట్టాడు. దాంతో స్కూటర్ సిమెంట్ దిమ్మెలకు తగిలి తల్లీ పిల్లలు రోడ్డుపై పడిపోయారు. వారి మీద నుంచి లారీ వెళ్లడంతో మలైకా, మీర్ అద్నాన్, రొకియా సుల్తానా అక్కడికక్కడే మృతి చెందారు. మరో చిన్నారి సిద్రా తీవ్ర గాయాలతో బయటపడింది. సమాచారం అందుకున్న తూప్రాన్ సిఐ శ్రీధర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి మృతదేహాలను తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయాలపాలైన చిన్నారిని హైదరాబాద్‌లో ఓ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.